క్లుప్తంగా

92 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు



వై.రామవరం సీహెచ్‌సీలో గర్భిణికి స్కానింగ్ చేస్తున్న వైద్యాధికారి

వై.రామవరం: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో మంగళవారం 92 మంది గర్భిణులకు స్కానింగ్, రక్తపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వీరిలో 14 మందిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించి ఆస్పత్రిలో జాయిన్ చేసుకున్నారు. వైద్య శిబిరానికి హాజరైన గర్భిణులందరికీ భోజన వసతి, రవాణా సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక తదితరులు పాల్గొన్నారు. చవిటిదిబ్బలు పీహెచ్‌సీలో కూడా వైద్యాధికారులు నరేంద్ర, దినేష్‌ల ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించారు.

పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు



కంద్రుంలో పశువులకు టీకాలు వేస్తున్న పశుసంవర్ధక శాఖ సిబ్బంది

డుంబ్రిగుడ: మండలంలోని కంద్రుం పంచాయతీలోని పశువులకు మంగళవారం గాలికుంటువ్యాధి నివారణ టీకాలను పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరి, సిబ్బంది త్రినాథ్,అనంత్‌రావు,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ



అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

కొయ్యూరు: అయోధ్య రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ నుంచి వచ్చిన పవిత్ర అక్షింతలను చీడిపాలెం పంచాయతీ పరిధి గ్రామాల్లో మంగళవారం ఇంటింటా పంపిణీ చేశారు. విశ్వ హిందూ పరిషత్ ప్రచార ప్రముఖ ఈర్లే మల్లిబాబు, మండల ప్రతినిధులు వెంకటేశ్వర్లు, వీర్రాజు, సత్తిబాబు, టీటీడీ ధర్మప్రచార కర్త పద్మరాజు, గిరిజన పూజారులు అమ్మాజీ, భవానీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

140 మందికి వైద్య సేవలు



అమీనాబాద్‌లో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష ఉచిత వైద్య శిబిరంలో 140 మందికి సేవలు అందించినట్టు హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ తెలిపారు. సర్పంచ్ కించు వెంకటలక్ష్మి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్ జీవన్, డాక్టర్ నాగార్జున, హెల్త్ అసిస్టెంట్లు శామ్యూల్, పద్దరాజు, స్టాఫ్ కుమారి, లక్ష్మి, భవాని, మురళి, 104 డీఈవో శ్రీనివాస్, ఆశ, ఏఎన్‌ఎంలు సేవలు అందజేశారు.

టీబీ రోగులకు నిత్యావసర సరకుల పంపిణీ



టీబీ రోగులకు సరకులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ శశికాంత్

జి.మాడుగుల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలో గల టీబీ వ్యాధి గ్రస్తులకు మంగళవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. బియ్యం, రాగి పిండి గోధుమపిండి, సెనగలు, కందిపప్పు తదితర సరకులను పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో నగికట్ల ప్రకాష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



జి.మాడుగులలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుతున్న వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గం సమన్వయకర్త విశ్వేశ్వరరాజు



రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ సీతమ్మ



కందులగాదిలో కేక్ కట్ చేస్తున్న అభిమానులు,నాయకులు

సంకల్ప యాత్ర ఓ చరిత్రాత్మక ఘట్టం

- సంకల్పయాత్ర పూర్తయి ఐదేళ్లు
- సంబరాలు జరిపిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్వహించిన నాటి ప్రజా సంకల్పయాత్ర ఓ చరిత్రాత్మక ఘట్టమని, ప్రజా సంకల్పం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో నెరవేరిందని పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు తెలిపారు. ప్రజా సంకల్పయాత్ర నిర్వహించి ఐదేళ్లు అయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించి, కేక్‌లు కట్ చేశారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జి.మాడుగుల: స్థానిక వైఎస్సార్‌సీపీ మండల కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గం సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు, వైఎస్సార్‌శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేలా, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా అధికార పీఠంపై కూర్చోబెట్టడానికి అందరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, ఎస్.రామకృష్ణ, గంగరాజు, ఎంపీటీసీ ఎ.నానాజీ, చిట్టిబాబు, వైస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు రామకృష్ణ, ఆంద్రయ్య, నాయకులు మత్స్యంనాయుడు, కె.సత్యనారాయణ, దేముళ్లనాయుడు, వలసయ్య,రమణ, పండన్న,సోమలింగం, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్ర పూర్తయి ఐదు ఏళ్లు కావడంతో మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ నేతలు సంబరాలు నిర్వహించారు. ఎంపీపీ సీతమ్మ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గణపతి, వైఎస్సార్‌సీపీ నేతలు జయదేవ్, మూర్తి, తిరుపతి, పులిరాజు, అప్పారావు, సన్యాసిరావు, రాజారావు, పిత్‌బాస్, సాధురాం తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: ప్రజా సంకల్ప యాత్ర నిర్వహించి ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా మండలంలో కందులగాదిలో అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం సంబరాలు జరిపి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, వార్డు సభ్యుడు చిట్టిబాబు, మండల వలంటీర్ల సంఘం అధ్యక్షుడు పరమేశ్వర రావు, నాయకులు శోభన్, చిన్నారావు పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ కుమారి, సర్పంచ్ సుభద్ర

గూడెంకొత్తవీధి: ప్రజా సంకల్పయాత్ర నిర్వహించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బోయినకుమారి, సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ నాగమణి రాజులమ్మ, నాయకులు అరుణ్, బాబి, వెంకట్, రామ్మూర్తి, చందు పాల్గొన్నారు.

క్రీడలతో ఉన్నత శిఖరాలకు...



క్రీడా పోటీలను ప్రారంభ కార్యక్రమంలో నాయకులు

వీఆర్‌పురం: క్రీడలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని మండలపరిషత్ ఏవో రత్నకుమారి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం క్రీడా పోటీలను సర్పంచ్ పూనెం సరోజనీ, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మిలతో కలిసి ఆమె రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు క్రీడాకారుల్లో స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. వడ్డిగూడెం, రాజుపేట తదితర సచివాలయాల్లో కూడా క్రీడాపోటీలను అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ పి.వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శులు శివప్రసాద్,స్వరూప్‌రెడ్డి ,వడ్డిగూడెం ఉప సర్పంచ్ కోట్ల శ్రీనివాస్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్‌మానటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు ,కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చిన సీఎం జగన్



వైఎస్సార్ పెన్షన్ కానుక పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ నూకరాజు



బకులూరులో పింఛన్ నగదు పంపిణీ చేస్తున్న బాబులు

కొయ్యూరు: ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ నగదును రూ.3వేలకు పెంచారని జెడ్పీటీసీ వారా నూకరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ అన్నారు. చిట్టింపాడు సచివాలయంలో నూకరాజు, బకులూరు సచివాలయంలో జల్లి బాబులు, ఆడాకులలో వెంకటరమణ మంగళవారం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చారని చెప్పారు. వైస్ సర్పంచ్ రాజుబాబు, చిట్టింపాడు సర్పంచ్ నూకాలమ్మ, డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు,గదబసాలుం సర్పంచ్ ఉల్లి నూకాలమ్మ, సచివాలయాల కార్యదర్శులు కృష్ణకుమారి, రాంబాబు, సచివాలయ కన్వీనర్ పెట్ల గాంధీ పాల్గొన్నారు.

పండగలా పింఛన్ల పంపిణీ

ముంచంగిపుట్టు: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పండగలా పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.జర్జుల పంచాయతీ సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఏనుగురాయి పంచాయతీ సర్పంచ్ నరసింగరావు, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, కర్రిముఖిపుట్టు సర్పంచ్ పూల్‌మొత్తిలు వలంటీర్లలతో గ్రామాలకు వెళ్లి పెరిగిన రూ.3 వేల పింఛన్ నగదు పంపిణీ చేశారు.



జర్జులలో పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ పార్వతమ్మ, నేతలు

అంబేడ్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మంగా బొజ్జయ్య, వైస్‌ఎంపీపీ బాలకృష్ణ

రంపచోడవరం: విజయవాడలో ఈ నెల 19న బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్నారని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ మంగా బొజ్జయ్య తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం సామాజిక సమతా సంకల్ప సాధికార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతర బొజ్జయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీటవేస్తోందని, ఆరోగ్యశ్రీలో రూ.25లక్షల వ్యయం వరకు కార్పొరేట్ వైద్యం చేయించుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణ నిర్వహించారు. కొత్తగా మంజూరైన 524 ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు షేక్ వలీ,పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాపారపు రూతూ, దండంగి సింహాద్రి, షేక్ ఇబ్రహీం, వార్డు మెంబరు కప్పల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకే సురక్ష శిబిరాలు



అడ్డతీగలలో నిర్వహించిన వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సర్పంచ్ పప్పుల చిట్టమ్మ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అడ్డతీగల: ప్రజల ఆరోగ్యానికి పరిరక్షించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు అడ్డతీగల సర్పంచ్ పప్పుల చిట్టమ్మ అన్నారు.అడ్డతీగల గ్రామసచివాలయం-1 పరిధిలోని ఏఎన్‌ఎం సబ్‌సెంటర్ వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు.వైద్యులు వెంకటరావు,ప్రత్యూష,రచన,సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొని 215 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఇద్దరిని రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి,మరో ఇద్దరిని కాకినాడ సామాన్య అస్పత్రికి రిఫర్ చేశారు.మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,వైద్య సిబ్బంది పాల్గొని సేవలు అందజేశారు.

డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు

అరకులోయ టౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మై భారత్- వికసిత్ భారత్-2047 అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుష్పరాజ్ పర్యవేక్షించారు. కళాశాల అధ్యాపకులు పట్నాసి చలపతిరావు, గణేష్, రాజు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో వి.భరత్ ప్రథమ స్థానం, బి.కల్యాణ్ ద్వితీయ స్థానం, రమేష్ తృతీయ స్థానంలో నిలిచినట్టు వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. యూత్ ఆఫీసర్ జి.మహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు పి.నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి పాల్గొన్నారు.



విజేతకు సర్టిఫికెట్ , మెమొంటో అందజేస్తున్న వైస్ ప్రిన్సిపాల్ పుష్పరాజ్

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన



ధర్నా చేస్తున్న మహిళలు

రాజవొమ్మంగి : మండలంలోని వట్టిగెడ్డ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు అవుగడ్డ నిర్మలాదేవి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు మంగళవారం ఆందోళన చేశారు. ఎన్‌హెచ్ 516ఈ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన తవ్వకాల వల్ల నాలుగు నెలల కిందట తాగునీరు సరఫరా అయ్యే పైపు లైన్లు కట్ అయినట్టు వారు చెప్పారు. దానిని బాగుచేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఖాళీ బిందెలతో రోడ్డు ఎక్కి రాస్తారోకో, ధర్నా చేశారు. కాగా సంబంధిత రోడ్డు నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఆ ప్రాంతానికి చేరుకొని సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా వాటర్‌ట్యాంకును ఏర్పాటు చేశారు. పైపు లైన్లను మూడు రోజుల్లో పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ

చోడవరం: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని చోడవరం సీఐ శ్రీనివాసరావు మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక అంబేడ్కర్ భవనంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ సంక్షేమానికి అంబేడ్కర్ ఆశయ సాధనకు సంఘాలు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో జయలక్ష్మి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చందోలు వెంకటేశ్వరరావు, రిటైర్డ్ లెక్చరర్ నడుపూరి దేముడు మాస్టారు, సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, అంబేడ్కర్ భవనం కార్యదర్శి వరప్రసాద్, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఎంఎస్ భాస్కరరావు, మత్స్యలింగం, చోడవరం, బుచ్చెయ్యపేట, చీడికాడ, కె.కోటపాడు మండలాలకు చెందిన సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన సీఐ శ్రీనివాసరావు, సంఘ నాయకులు

రామకృష్ణకు నివాళి



రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: మండలంలోని సొలభం పంచాయతీ కేంద్రంలో సచివాలయ కన్వీనర్ రీమెల బాలకృష్ణ సోదరుడు రామకృష్ణ మంగళవారం మృతి చెందారు. రామకృష్ణ మృతదేహాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సందర్శించి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎస్. రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్. మత్స్యకొండంనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ ఎల్.కల్యాణం, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, కూడా చిన్నారావు, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు బి. మత్స్యకొండంనాయుడు తదితరలు పాల్గొన్నారు.

జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



ఎస్‌ఐ ఉపేంద్ర

గొలుగొండ: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణదేవిపేట ఎస్‌ఐ ఉపేంద్ర హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంకసింగి, నాగాపురం ఏఎల్‌పురం, లింగంపేట, చోద్యం, గాదంపాలెం తదితర గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాటతోపాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించొద్దని హెచ్చరికలు చేశారు.

నేటి నుంచి ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలు

చింతూరు: ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల్లో భాగంగా బుధవారం నుంచి మండలస్థాయి పోటీలు నిర్వహించనున్నట్టు చింతూరు ఎంపీడీవో రవిబాబు మంగళవారం తెలిపారు. మూడు రోజుల పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. పురుషులకు సంబంధించి క్రికెట్‌లో 13, బ్యాడ్మింటన్‌లో 10, కబడ్డీలో 12, వాలీబాల్‌లో 12, ఖోఖోలో 6 జట్లు, మహిళలకు సంబంధించి బ్యాడ్మింటన్‌లో 6, కబడ్డీలో 6, వాలీబాల్‌లో 3, ఖోఖోలో 5 జట్లు పాల్గొనున్నట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ పోటీల్లో 606 మంది పురుషులు, 195 మంది మహిళలు ఆడనున్నట్టు ఆయన చెప్పారు.

కొయ్యూరు: చీడిపాలెం పంచాయతీ సింగవరం పోలీసు గ్రౌండ్‌లో బుధవారం నుంచి ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలను నిర్వహిస్తామని ఎంపీడీవో లాలం సీతయ్య మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.



గూడెంకొత్తవీధిలో క్రీడాకారులతో కలసి ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలి

గూడెంకొత్తవీధి: మండల స్థాయిలో బుధవారం నుంచి జరగనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను విజయవంతం చేయాలని గూడెంకొత్తవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. క్రీడాకారులతో కలసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ర్యాలీలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంతో లాభాలు

రంపచోడవరం: జిల్లాలో లభించే సహజ వనరులను సద్వినియోగం చేసుకుని గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చిరంజీవి అన్నారు. దేవీపట్నం మండలం సీతారం పోలవరం నిర్వాసిత కాలనీలో గిరిజన మహిళలకు మంగళవారం ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టగొడుగుల పెంపకం కేంద్రంలో సాంకేతిక సలహాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవీకే ద్వారా గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతిఏటా వివిధ రకాల శిక్షణలు ఇస్తున్నట్టు తెలిపారు. పుట్టగొడుగుల పెంపకంతో లాభాలు ఆర్జించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సుబ్బరాజు, కో ఆర్డినేటర్ రాము, సునీత, కృష్ణవేణి పాల్గొన్నారు.



పుట్టగొడుగుల పెంపకంపై సలహాలు ఇస్తున్న కేవీకే శాస్త్రవేత్త చిరంజీవి

పేదలకు అండగా ఉండటమే సీఎం లక్ష్యం



రామన్నపాలెంలో లబ్ధిదారుకు పింఛను అందిస్తున్న వైస్ ఎంపీపీ రాజారావు

మాకవరపాలెం: పేదలకు అండగా ఉండటమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైస్ ఎంపీపీ తుల్లు రాజారావు, వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి భీమిరెడ్డి గోవింద అన్నారు. మంగళవారం రామన్నపాలెంలో ఆయన లబ్ధిదారులకు వైఎస్సార్ పింఛను కానుకగా రూ.3 వేల నగదు పంపిణీ చేశారు. బూరుగుపాలెం సచివాలయం వద్ద లబ్ధిదారులతో కలసి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నూతన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి, మరలా జగన్ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రామన్నపాలెం సర్పంచ్ మాకిరెడ్డి అయ్యప్ప, పార్టీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆందోళన

ముంచంగిపుట్టు/రాజవొమ్మంగి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముంచంగిపుట్టు, రాజవొమ్మంగిలలో అంగన్‌వాడీలు మంగళవారం ఆందోళన చేశారు. పోలీస్‌స్టేషన్ల వద్ద ధర్నా నిర్వహించారు.

దివ్యాంగ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

రావికమతం: దివ్యాంగుల సేవ దైవ సేవతో సమానమని చోడవరం ఫోర్ జీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ తెలిపారు. మండలంలో పదో తరగతి చదువుతున్న 20 మంది దివ్యాంగ విద్యార్థులకు రూ.10 వేల విలువ చేసే స్టడీ మెటీరియల్, రగ్గులు, పరీక్ష అట్టలను ఆమె మంగళవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా మేడివాడ హైస్కూల్‌లో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. హెచ్‌ఎం రామారావు, ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మినాయుడు, జగన్నాథనాయుడు పాల్గొన్నారు.